

శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి
పూజా విధానం

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారి పూజా విధానము

ఓం విశ్వ కర్మణి స్వాహా
ఓం సనాతనాయస్వాహా
ఓం జగన్మయాయ స్వాహా
ఓం బ్రహ్మణే నమః
ఓం అచ్చుతాయ నమః
ఓం సర్వజ్ఞాయ నమః
ఓం శునాశీరాయ నమః
ఓం విశ్వకర్తనాయ నమః
ఓం పరమేష్టినే నమః
ఓం జనార్ధనాయ నమః
ఓం వాసుదేవాయ నమః
ఓం మఘవతే నమః
ఓం సవిత్రేనమః
ఓం లోకేశాయ నమః
ఓం అదోక్షా జాయ నమః
ఓం జిష్ణవే నమః
ఓం పూష్ణే నమః
ఓం శంకరాయ నమః
ఓం ప్రజాపతయే నమః
ఓం విష్ణవే నమః
ఓం శివాయ నమః
ఓం వాస్తోష్పతయే నమః
ఓం కర్మసాక్షిణే నమః
ఓం స్వయంభూవిశ్వకర్మణే నమః

అక్షతలను ఎడమవైపు విడువలెను.

ఉత్తిష్టంతు భూత పిశాచాః యేతేభూమి భారకాః
ఏ తేషా మవిరోదేనా బ్రహ్మ కర్మ సమారభే

ప్రణాయామం

ఓం భూః ఓం భువః ఓగు సువం: ఓం మహః ఓం జనః ఓం తపః ఓగ్ం సత్యం ఓం తత్స వితుర్వరేణ్యం భర్గోదేవస్య దీమహి - దీయోయోనః ప్రచోదయాత్ ఓమాపోత్యో తీరసోమృతం బ్రహ్మ భూర్భు వస్సువరోమ్.

శుభాబ్యాం శుభే శోభనేముహూర్తే శ్రీ మహావిష్ణురాజ్ఞయా ప్రవర్త మానస్య అధ్య బ్రాహ్మణః ద్వితీయ పరార్థే - శ్వేత వరాహ కల్పేవైవ స్వత మన్వంతరే కలియుగే ప్రథమ పాదే జంబూ ద్విపే భరతవర్షే భరత ఖండే మేరోః దక్షిణదిగ్భాగే శ్రీ శైలస్య ఈశాన్య ప్రదేశే కృష్ణా గోదావరి యోర్మద్యదేశే సమస్త విశ్వ బ్రాహ్మణ సన్నిదౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక - చాంద్రమానేన - సంవత్సరే - ఆయనే - రుత్ - మాసౌ - పక్షౌ తిదౌ - వాసరే - శుభ నక్షత్రౌ.

శుభయోగే శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టయాం శుభతిదౌ శ్రీమాన్ - గోత్రః నామదేయః, శ్రీమతస్య గోత్రస్య నామదేయస్య మమసహ కుటుంబస్య క్షేమస్థైర్య విజయ అభయాయురారోగ్య ఐశ్వర్య అభివృద్యర్థం శ్రీ గోవిందాంబ సమేత వీర బ్రహ్మేంద్రస్వామి దేవతా ప్రీత్యర్థం ధ్యానావాహనాది షోడషోపచార పూజాం కరిష్యే

తదంగ కలశారాధనం కరిష్యే
కలశే గంధ పుష్పాక్షతైరభ్యర్చ్యం
గంగే చైమునేచైవ గోదావరి కృష్ణవేణీచగౌతమీ
భగీరథీచ విఖ్యాతాః పంచ గంగా ప్రకీర్తితా!
అయాంతు శ్రీ వీరబ్రహేంద్రస్వామి పూజార్థం మమ
దురితక్షయ కారకాః పూజా ద్రవ్యాణి చ సంప్రోక్ష్య
దేవం ఆత్మానంచ సంప్రోక్ష్య (తరువాత గణపతి పూజ చేయాలి)

ధ్యానం

వీరం వీరభయాది తత్ప్రభరితం వీరాసనస్థం సదా
వీరశ్రేష్ఠ మనుక్త వీరలినుతం వీరాధి వీర హరిమ్
వీరేంద్రం ఘనవీరవీర శుభదం వీరాది మార్తాదిశం
వీరాచారః మహంభజామి సతతం శ్రీ వీర నారాయణం భజే
శ్రీ గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామినే నమః
ధ్యయామి, ఆవాహయామి, నవరత్నఖచిత సింహాసనం
సమర్పయామి, పాదాయోః పాద్యం సమర్పయామి హస్తయోః
అర్ఘ్య సమర్పయామి ముఖే ఆచమనీయం సమర్పయామి

మంత్రం : ఆపోహిష్టామ యోభువః తాన ఊర్జేద ధాతన
మహేరణాయచక్షసే
యోవశ్శివతమోరసః తస్య భాజయతే అనహః ఉశతీరవ
మాతరః తస్మా అరంగ మమవో యస్యక్ష యాయ జిన్వద
ఆపోచనయథా జనః

వస్త్రం : అభివస్త్రా సువసనాన్ న్యరుషాబిదేనో సూదుఘాః
పూయమనాః అభిచంద్రా భర్తవేనో హిరణ్యాభ్యస్వానో
రధినోదేవోసోమా
గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామినే నమః
వస్త్రయుగ్మం, సమర్పయామి

యజ్ఞోపవీతం : యజ్ఞోపవితం పరమం పవిత్రం ప్రజాపతేః
యత్సహజం పురస్తాత్ ఆయుష్యం అగ్రియం
ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః
శ్రీ గోవింధాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామినే నమః
యజ్ఞోపవీతం సమర్పయామి



గంధం : గంధ ద్వారాం దురాదుర్షాం నిత్య పుష్టాంకరీషిణీం
ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామేహోపహ్వాయే శ్రియం

శ్రీ గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామినే నమః
గంధం సమర్పయామి

షోడశనామావళి

ఓం వీరాయ నమః
ఓం వీరాసనస్థాయ నమః
ఓం పరబ్రహ్మణే నమః
ఓం వీరాధి వీరాయ నమః
ఓం వీరేంద్రాయ నమః
ఓం వేద వేద్యా నమః
ఓం వేదాంత వేద్యాయ నమః
ఓం వేధ గోచరాయ నమః
ఓం వీరాగ్ర గణ్యాయ నమః
ఓం వీర నారాయణాయ నమః
ఓం ఆది మద్యాంత రహితాయ నమః
ఓం సూర్యమండల మద్యవర్తినే నమః
ఓం సూర్యనారాయణాయ నమః
ఓం సర్వతీర్థ గోచరాయ నమః
ఓం పరతత్వాయ నమః
ఓం సర్వవ్యాపినే నమః

అష్టోత్తర శతనామావళి

ఓం శ్రీ వీరబ్రహ్మయోగీంద్రాయ నమః
ఓం స్వప్రకాశాయ నమః
ఓం శివంకరాయ నమః
ఓం అంతర్ముఖ సమారాధ్యాయ
ఓం శ్రీమతే నమః
ఓం వీరనారాయణాయ నమః
ఓం అభేధ్యాయ నమః
ఓం త్రయీమార్గ ప్రవర్తకాయ నమః
ఓం ప్రజ్ఞానాయ నమః
ఓం ప్రకృతీః పరాయనమః
ఓం అనాధయే నమః
ఓం ఆద్వయాయ నమః



ఓం అచింత్యాయ నమః
ఓం సునాదాతీత విగ్రహాయ
ఓం అనిలా నమః
ఓం నిస్పహాయ నమః
ఓం అఖండాయ నమః
ఓం సూర్యమండల మధ్యస్థాయ నమః
ఓం సర్వయోగేశ్వరాయ నమః
ఓం ప్రసన్న వదనాం బోజాయ నమః
ఓం సర్వాతీతాయ నమః
ఓం సనాతనాయ నమః
ఓం అజ్ఞానతి మిరాధిత్యాయ నమః
ఓం చిధృపాయ నమః
ఓం చిన్మయాయ నమః
ఓం అవ్యక్తయ నమః
ఓం సంసారార్ణ పతాంకాయ నమః
ఓం చిదానందాయ నమః
ఓం మహాతేజాయ నమః
ఓం సాక్షాదిష్ట స్వరూపధృతే నమః
ఓం జితేంద్రియాయ నమః
ఓం గతాయ నమః
ఓం స్థాణవే నమః
ఓం మహాపాతక నాశనాయ నమః
ఓం చిన్ముద్రాహస్తాబ్యాయ నమః
ఓం నిర్నిద్రాయోగరూపకాయ నమః
ఓం నాదబిందుకళాతీతాయ నమః
ఓం సర్వతీర్థకాయ నమః
ఓం అద్భుతాయ నమః
ఓం నిర్వికల్పాయ నమః
ఓం నిరాకారాయ నమః
ఓం నిరపేక్షాయ నమః
ఓం నిరాశ్రయాయ నమః
ఓం నిరామయాయ నమః
ఓం నిరాలంబాయ నమః



ఓం సర్వసారాయ నమః
ఓం సునిశ్చితాయ నమః
ఓం మహోమూర్తయే నమః
ఓం మహాదీప్తయే నమః
ఓం సునందవేద్యాయ నమః
ఓం స్వయం ప్రభవే నమః
ఓం అష్టపాశవినుర్ముక్తాయ నమః
ఓం శిష్టాభీష్ఠ ప్రదాయకాయ నమః
ఓం అతీంద్రియ జ్ఞాననిధయే నమః
ఓం సర్వతంత్రకాయ నమః
ఓం సదాశుచయే నమః
ఓం నిష్కామాయ నమః
ఓం సత్‌భావనాయ నమః
ఓం అనంతాయ నమః
ఓం నిష్కళంకాయ నమః
ఓం నిరీంద్రియాయాయ నమః
ఓం నిర్మలాయ నమః
ఓం నిగమాభిద్యాయ నమః
ఓం నిర్మలాయ నమః
ఓం నిస్సమాధికాయ నమః
ఓం నిష్క్రియాకారాయ నమః
ఓం నిరసూయాయాయ నమః
ఓం నిరంజనాయ నమః
ఓం పరేశాయ నమః
ఓం పరమానందాయ నమః
ఓం పరమార్థ ప్రకాశకాయ నమః
ఓం పరతత్వాయ నమః
ఓం సురారాధ్యాయ నమః
ఓం పరంజ్యోతిషే నమః
ఓం పరాత్పరాయ నమః
ఓం భగవతే నమః
ఓం సర్వరసజ్ఞాయ నమః
ఓం సజాతీయాది వర్ణతాయ నమః
ఓం వేదాంత వేద్యాయ నమః
ఓం మహాలక్ష్మి వరప్రదాయ నమః
ఓం విశ్వతీతాయ నమః
ఓం సువిశ్యాతాయ నమః
ఓం ప్రత్యగాత్మనే నమః
ఓం విరాడ్వ పుష్ఠే నమః
ఓం సుప్రసన్నాయ నమః
ఓం షడూర్మిరహితాయ నమః
ఓం అచలాయ నమః
ఓం యమాద్యష్టాంగ నిష్ణాతాయ నమః
ఓం శమాదిగుణ విగ్రహాయ నమః
ఓం సర్వగాయ నమః
ఓం శ్రీ పీఠాయ నమః
ఓం శిష్యహృత్తహారకాయ నమః
ఓం స్వానుభూతిరసాపేశాయ నమః
ఓం సర్వభూతదయా పరాయ నమః
ఓం అర్పమేయాయ నమః
ఓం చిదాకాశాయ నమః
ఓం పునరావృత్తినాశకాయ నమః
ఓం నిర్గుణాయ నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం నిశ్చలాయ నమః
ఓం సత్ప్రకాశాయ నమః
ఓం అద్వైతాయ నమః
ఓం అవాఙ్మానసగోచరాయ నమః
ఓం కైవల్యకారణాతీతాయ నమః
ఓం దివ్యజ్ఞాన నిదర్శనాయ నమః



ఓం సచ్చిదానందాయ నమః

ఓం శ్రీ గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామినే నమః
అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి.

ధూపము

వనస్పత్యుద్భ షైద్దిర్ణానానాగం ధైస్సు సంయుతః।
ఆఘ్రేయ సర్వదేవానాం। ధూపోయం ప్రతిగృహ్యతామ్
శ్రీ గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామినే నమః ధూపమాఘ్రాపయామి.

దీపము

సాజ్యం త్రివర్తి, సంయుక్తం వహ్నినాయోజితం ప్రియం, గృహాణమంగళం దీపం త్రైలోక్యతిమిరాపహా, భక్త్యా దీపం, ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే, త్రాహిమాం నరకాద్ఘోరాధివ్యజ్యోతిర్న మోస్తుతే। శ్రీ గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామినే నమః దీపం దర్శయామి. ధూపదీపానంతరం శుద్ధచమనీయం సమర్పయామి.

నైవేద్యము

ఓం భూర్భువస్సువః తత్సవితర్వరేణ్యాం భర్గో దేవస్యధీ మహిధీయోయోనః ప్రచోదయాత్. సత్యంత్వర్తేన పరిషించామి అమృతమస్తు అమృతో పస్తరణమసి శ్రీ గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామినే నమః నారికేళ ఫలగుణ నేవేద్యం సమర్పయామి. ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయస్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, మధ్య మధ్యేపానీయం సమర్పయామి.

ఉత్తరా పోపనం సమర్పయామి
హస్తౌ ప్రక్షాళయామి పాదౌ ప్రక్షాళయామి
శుద్ధ ఆచమనీయం సమర్పయామి.
తాంబూలం సమర్పయామి.

సమ్రాజంచ విరాజంచ అబిశ్రీర్యాచనో గృహే
లక్ష్మీరాష్ట్ర శ్రీయాముఖేతాయ మాసగం స్రృజామసి
సంతత శ్రీరస్తు సమస్త సన్మంగళాని భవంతు
నిత్యత శ్రీరస్తు నిత్య మంగలాని భవంతు.

మంత్రపుష్పం : రాజాధి రాజాయ ప్రసంయ సాహినీ నామో వయం వైశ్రవణాయ కుర్మహే సమేకా మాన్ కామకాయమహ్యాం కామేశ్వరోవై శ్రవణో దదాతు. కుబేరాజవై శ్రవణాయ మహారాజాయ నమః

ఓం తత్‌బ్రహ్మ ఓం తద్వాయుః ఓం తధాత్మః
ఓం తత్సత్యం ఓం తత్సర్వం, ఓం తత్ పురోర్ణమః

అంతశ్చరతి భూతేష్ గుహాయాం విశ్వమూర్తిష్త్వం యజ్ఞస్త్వం వషట్కారస్త్వ మింద్రస్త్వగ్ం రుద్రస్త్వం విష్ణుస్త్వం బ్రహ్మాస్త్వం ప్రజాపతిః త్వంతదాప అపోజ్యోతీర సోమృతంరబ్రహ్మ భూర్భు వస్సువరోం శ్రీ గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామినే నమః

సువర్ణ దివ్య మంత్రం పుష్పం సమర్పయామి.

ప్రదక్షిణ

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ
తానితాని ప్రణస్యంతే ప్రదక్షిణం పదే పదే
పాపోహం పాప కర్మాహం పాపాత్మా పాప సంభవః
త్రాహిమాం కృపాయాదేవ శరణాగత వత్సల
అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్ కారుణ్యా బావేన రక్ష రక్షో
శ్రీ గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామినే నమః
ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి

సాష్టాంగ నమస్కారం

ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచసాతధా
పద్భ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామోష్టాంగ ముత్యతే
శ్రీ గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామినే నమః
సాష్టాంగ నమస్కారన్ సమర్పయామి
యస్స స్మృత్యాచ నామోఖ్యచ తపః పూజా క్రియాదీషు
న్యూనం సంపూర్ణతాంయాతి సద్యోవందే తమత్యుతం
మంత్రహీనం, క్రియాహీనం, భక్తిహీనం
శ్రీ గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామినే నమః
సుప్రీత సుప్రసన్నా వరదా భవతు
ఏతత్ఫలం వీరబ్రహ్మేంద్రార్పణమస్తు
అని అక్షతలు నీళ్ళు వదలవలెను.

****



వీరబ్రహ్మేంద్రస్వామివారి కమనీయ కథా వ్రత కల్పము

ప్రథమాధ్యాయము:

శ్రీహరి తన హృదయరాజ్ఞియైన శ్రీ మహాలక్ష్మితో సరస సల్లాపము లాడుచుండెను. ఆ ఆనంద సమయాన భూలోకమునుండి భూదేవి ఆర్తనాదము వినిపించెను. వెంటనే శ్రీహరి వైకుంఠము విడిచి భువికి బయలు దేరెను. ఆ సమయాన హస్తముల నలంకరించిన శంఖ, చక్రగదాదులు తొట్రుబాటున హస్తముల నుండి జారెను. 'ఈ తొట్రుబాటుకుగల కారణమేమై యుండునని' యోచించగా 'ఈ భువి పాపభూయిష్ఠమై యుండుటవలనగదా! ఈ విధముగా జరిగినదని శ్రీహరి తలచెను.

ఈ సందర్భమున సనకసనందనాదులు శ్రీహరి కెదురేగి సాష్టాంగ ప్రణామము లాచరించినవారై "స్వామీ! తమరు భువికేతెంచుటకుగల కారణమేమైయున్నదని ప్రార్థించిరి. శ్రీ హరి వినమ్రులైన ఆ ఋషులకు ఈ విధముగా చెప్పెను.

"ఋషులారా! ఈ కలి ప్రభావముచేత సతమతమౌచున్న భూమాత భారమును తొలగించుటకు, ఈ కలి ప్రభావమునుండి మానవులను తరింప జేయుటకును, ఏతెంచుచుంటినని" అని చెప్పగా మరల "జగద్రక్షకా! కలి ప్రభావమునుండి మానవులు తరించు మార్గమే"మని ప్రార్థించగా శ్రీహరి "మహర్షులారా! నేను భువియందు దేవ బ్రాహ్మణుల ఇంట జన్మించి భూత భవిష్యత్, వర్తమాన కాలములను తెలియపరచు "కాలజ్ఞాన"మనబడు గ్రంథమును రచించి ఆ గ్రంథము ద్వారా కలి మానవులను తరింపజేసెదనని చెప్పెను. మరల ఆ మహర్షులు "స్వామీ! ఈ కలి పీడిత మానవులు గత జన్మ సంస్కార ఫలితముల చేత బద్ధులైన వారగుటవలన మీరు రచింపబోవు "కాల జ్ఞాన గ్రంథము" యొక్క విశిష్టతను, ప్రభావమును అవగాహన చేసుకొనలేరుగదా! కాన వారు త్వరితగతిని చైతన్యవంతులై, తరించగల మార్గమేమైన ఉన్నచో వివరింపుడని ప్రాధేయపడి ప్రార్థించిరి.



శ్రీహరి వారి కోర్కెను మన్నించి 'కలియుగమందు శ్రీవీరబ్రహ్మేంద్రస్వామివారి వ్రత'మనెడి వ్రతము గలదు. అది బ్రహ్మయజ్ఞముతో సమానమైనది. కాన ఇచ్ఛగల మానవులు త్రికరణశుద్ధిగా యధాశక్తితో వినమ్రులై ఆచరించిన వారి వారి పాప ఫలములనుండి రక్షింపబడి పునీతులై ఇహమున సంపూర్ణ ఆయురారోగ్యైశ్వర్య భోగభాగ్యములతో ఆనందమయులగుదురు. పరమున మోక్ష ప్రాప్తి నందెదరు." అని శ్రీహరి శ్రీవీరబ్రహ్మేంద్ర అక్షర ప్రభావమును వివరముగా వివరించెను.

శ్రీ **"శ్రీ"యన సిరిసంపదల నిచ్చెడిది.**

వీ **"వీ"యన వీడని విధివ్రాతను మార్చగల్గెడిది.**

ర **"ర"యన రజోగుణమును పోగొట్టగల్గెడిది**

బ్రహ్మ **"బ్రహ్మ"యజ్ఞఫలము నిచ్చెడిది.**

అహంకారమును నశింపజేసి **"అహం బ్రహ్మాస్మి"** అనే స్థితికి తెచ్చునది.

కాన ఈ అక్షర ప్రభావమును గ్రహించి భక్తిభావముతో దీక్షాపరులై వ్రతమాచరించిన ఇహ, పర, సుఖములంది తరించగలరని చెప్పుచుండగా వినమ్రులైన ఆ ఋషి పుంగవులకు "శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి" వ్రత విశిష్టతను తెలిపెను. మరల ఆ ఋషి పుంగవులు కలియుగమందు ఈ వ్రతమును ప్రచారముచేయు భాగ్యము మాకు కలిగింపుడని శ్రీమహావిష్ణువును వేడుకొనిరి. "స్వామీ! ఎన్నెన్నో అవతారములను చూచి తరించితిమి. ఈ కలిలో మీ దివ్య అవతార సందేశములను వినివాంఛించుచున్నాము" అని వేడిరి.

ఆ శుభ సమయమున ఆ దివ్య మంగళ స్వరూపుడైన శ్రీహరి వారి కోర్కెను మన్నించి, దేదీప్యమానమైన బ్రహ్మ తేజస్సుతో కూడిన విశ్వరూపిగా "విశ్వకర్మ" స్వరూపమును చూపించెను. ఆ దివ్య మంగళ స్వరూపమందుగల దివ్యలీలలు ద్వాపర యుగమందుగల శ్రీ కృష్ణావతారముగను, కలియుగమందు అవతరించబోయే "శ్రీ విరాట్ వీరబ్రహ్మేంద్ర" విశ్వరూపముగాను అవగాహన చేసికొని కొనియాడుచుండిరి.

ద్వాపరయుగమున ముగ్ధమోహనాకారుడైన శ్రీకృష్ణుని శిరమునందు మూడు ముడులతో ముచ్చటగా కుదువబెట్టిన పింఛము, ఈనాడు త్రిగుణములను బంధించు మూడు ముడులు కలిగిన బ్రహ్మ స్వరూపము. ఆనాడు లలాటమందు ధరించిన కస్తూరీతిలకము ఈనాడు విభూతిరేఖలై త్రిభువనములను వెలుగొందజేయ బ్రహ్మతేజస్సే-వక్షస్థలమందు ధరించిన కౌస్తుభమునకు బదులుగా ఈనాడు రుద్రాక్షలు దేదీప్యమానమై భువనమెల్ల ప్రకాశింపజేయును. ఆనాటి వేణువునకు బదులుగా ఈ స్వామికి చేతి బెత్తముగాను, మణికట్టునందు పంచముఖీ రుద్రాక్షలతోను, ఆనాటి కృష్ణావతారమందుగల ముత్యాలహారము ఈ స్వామికి కంఠహారమందు ఏకముఖీ రుద్రాక్షలహారమైయున్నదని అన్వయించుకొనుచు ఆహ్లాదముతో ఆనందపరవశులైరి.

ద్వితీయాధ్యాయము :

సనకసనందన ఋషులకు ఇచ్చిన మాట ప్రకారము "శ్రీ విరాట్ వీరబ్రహ్మేంద్రులు"గా కలియుగమందు అవతరించి గతజన్మ సంబంధిత జీవుల నుద్ధరించుటకు, కలి మానవులను కలినుండి దూరము చేసి చైతన్యవంతులుగా బ్రహ్మసంతతివారిగా తీర్చిదిద్ది తాను కలియందు జన్మించుటకుగల కారణములు అవగాహన చేసికోమని సమాధిని పొందెను.

శ్రీ స్వామివారి ఆశీర్వాద, ఆదేశానుసారముగా పుష్పగిరి అగ్రహారమునందు సుశర్మ, సుశీల దంపతులు, కార్తీకశుద్ధ ఏకాదశీ సోమవారం రోజున "శ్రీ విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామివారి వ్రతమును" చేయనిశ్చయించుకుని ఆ దంపతులు ఆ గ్రామమందుగల బ్రాహ్మణ, బ్రాహ్మణేతర కులస్థులందరినీ భేదభావములేక సాదరముగా ఆహ్వానించి మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తముగా వేదమంత్రాలతో శ్రీ స్వామివారి పూజా కార్యక్రమము మొదలిడిరి. అది జరుగుచుండగా అదే గ్రామమునకు చెందిన మాదిగ కక్కని వంశమునకు చెందిన వీరయ్య దారిద్ర్యబాధతో జీవించుచు దొంగగా ముద్రింపబడి, కుటుంబ పోషణకై ధనార్జనకు బయలుదేరెను. మార్గమధ్యమున క్షుద్బాధతో ఉన్న వీరయ్య తాను మాదిగవాడనను భావన మరచి

ఆకలిబాధను తీర్చుకొనుటకు సుశర్మ, సుశీల దంపతులచే శాస్త్రీయముగా నిర్వహించబడుచున్న పూజా కార్యక్రమము వద్దకు వచ్చుచుండెను. ఆ సమయాన అచ్చట గల బ్రాహ్మణులు కొందరు "నీవు మాదిగవాడవు" అంటరాని వాడవు, ఇచ్చటకు వచ్చుట తగదని ద్వేషించుచున్ననూ "కాస్త ప్రసాదము పెట్టండి బాబూ! ఆకలితో చాలా బాధపడుతున్నానని అతడు ప్రాధేయపడెను. అయినను వారు కోపోద్రిక్తులై వీరయ్యను సొమ్మసిల్లువరకూ కొట్టిరి. అలా కొట్టిన బ్రాహ్మణులకు కాళ్ళు, చేతులు, స్వాధీనము తప్పి నిర్వీర్యులైరి. దెబ్బలు తిన్న వీరయ్య మూలుగుచు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారిని మనసారా ప్రార్థించుకొనుచు లేవలేని స్థితిలో పడి ఉండెను. కొట్టిన బ్రాహ్మణులకు ప్రాయశ్చిత్తము జరిగిన విషయము సుశర్మ దంపతులకు తెలిసినది. వారు వెంటనే వీరయ్యకు తీర్థ ప్రసాదము లిచ్చి, భోజనము పెట్టిరి. శక్తిహీనులై, నిస్సహాయులైన బ్రాహ్మణులకు వారి వారి తప్పిదములను తెలియపరచి శ్రీ స్వామివారి వ్రత మహిమ అందరికీ చెప్పడని చెప్పెను.

వీరయ్య శ్రీ స్వామివారిని తలచుకొనుచు ధనార్జనకు మరియొక గ్రామము బయలుదేరుచుండగా శంకరశాస్త్రి అను ఒక వృద్ధ వైదిక బ్రాహ్మణుడు దొంగగా ముద్రింపబడి వచ్చుచున్న వీరయ్యను చూచి భయముతో తన వద్దనున్న ధనమును, ఆహార పదార్థములను దొంగిలించునేమోనని భయముతో తన వద్దనున్న ధనమును కాపాడుకొనుటకు వీరయ్యతో ఈ విధముగా మోసపు మాటలు చెప్పదొడగెను. ఏటి అవతల ఒక విశ్వ బ్రహ్మణుడు తీర్థయాత్రలు చేయుచు, ఆధ్యాత్మిక ప్రవచనములు జరుపుచు. శిష్యబృందముతో, భక్తులవద్దనుండి సంపాధించిన ధన, కనక, వస్తువులతో ఊరేగింపుగా వచ్చుచున్నాడు. కాన నీవు వానిని సమీపించిన, నీ యుక్తిచే నీకు కావలసిన ధనమును సంపాదించుకొనగలవు. నీవు చాలా" "అదృష్టవంతుడవు" అని మోసపు మాటలు చెప్పి తన ఎదుటినుండి దొంగ వీరయ్యను తప్పించెను. ఆ మాటలు నమ్మిన వీరయ్య పొంగి ప్రవహించుచున్న ఏరును దాటి ఆవలి గట్టునకు చేరి సొమ్మసిల్లి పడిపోయెను.



అట్లు పడియున్న వీరయ్య వద్దకు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారు వృద్ధ బ్రాహ్మణునివలె మారువేషముతో వచ్చి వీరయ్యను వెన్నుతట్టి లేపగా ఆ దివ్య

స్పర్శ తగలగానే తెలివి తెచ్చుకున్న వీరయ్య "స్వామి! మీరెవరు? నాపేరు, నా స్థితి, మీరెట్లు గ్రహించి వచ్చితిరి? చూడగా మీరు నాపాలిట దివ్య పురుషులై వచ్చినారు, మీరు భగవత్ స్వరూపులు అని వినయపూర్వకముగా నమస్కరించుచు "మీ దర్శన భాగ్యముచే ధన్యుడనైతిని" అని ప్రార్థించుచున్న వీరయ్య స్థితిని గ్రహించిన శ్రీ స్వామివారు నీవు చాల ఆకలిబాధతో ఉన్నావు. మా శిష్యులందరితో కలిసి భోజనం చేసి ముందు నీ క్షుద్బాధ తీర్చుకో, తరువాత నీవు నమ్మిన భగవంతుడే నీ ఆలుబిడ్డలకు తిండిపెట్టలేడా! పెట్టగలడు. నమ్మినవారికి రక్షణ తప్పక దొరుకును. అన్నము పరబ్రహ్మ స్వరూపము, దీనికి కుల, మత, ప్రసక్తిలేదు. "అన్నము జీవనాధరము" అని తృప్తిపరిచి, భోజనపు ఏర్పాట్లు జరుగుచుండగనే సిద్ధుని పిలిచి నాయనా! సిద్ధా! మనలను నమ్మిన వీరయ్య కుటుంబ పరిస్థితి చాలా హీనముగా నున్నది. కాన ఆ కుటుంబమునకు సరిపడ ఆహార వస్తు సామాగ్రి వెంటనే వీరయ్య యింటికి చేర్చమని చెప్పెను. చెప్పినది తడవుగా సిద్ధయ్య నవాబు వేషధారియై వీరయ్య యింటికి స్వామి ఆదేశానుసారముగా ఆహారవస్తు సామాగ్రి, ధనమును తీసికొని వెళ్లి భార్యకు, పిల్లలకు అందించి "వీరయ్య సాహెబ్ వెనుక వస్తు"న్నారని చెప్పి. వారిని ఆశ్చర్యచకితులను వేసి తిరిగి వచ్చెను.

వీరయ్య శ్రీ విరాట్ స్వామివారి దయకు పాత్రుడై వారి శిష్యబృందముతో తృప్తిగా భోజనముచేసి శ్రీస్వామివారి ఆశీస్సులు, వారు ప్రేమతో ఇచ్చిన కానుకలు తీసుకుని ఇంటికి తిరిగివచ్చుచున్న సమయమున మార్గమధ్యమున మోసపు మాటలు చెప్పి పంపించిన శంకరశాస్త్రి అను వృద్ధ బ్రాహ్మణుడు తటస్థించి, జరిగిన విశేష విషయములు వీరయ్య ద్వారా తెలుసుకుని తన తప్పిదమును గ్రహించి తానొక విధముగా తలచిన మరియొక విధముగా వీరయ్యకు జరిగినదని మనసున తలచి, "అట్లయిన నీ స్వామిని, ఆబ్రహ్మస్వరూపుని నాకును చూపించు, నేనును వారిని ఆశ్రయించి ఆరాధింతును" అని చెప్పిన శంకరశాస్త్రిగారి మాటలకు వీరయ్య "నేను ఇంటికి వెళ్లి, నా ఆలుబిడ్డలను చూచి మరల వచ్చి మిమ్ములను స్వామి వద్దకు తీసుకు వెళ్లెదను" అని చెప్పి వీరయ్య తన ఇంటికి చేరెను.

చేరగానే తన ఇల్లును గుర్తుపట్టలేనంతగా ఆనంద కోలాహలముతో భార్యాబిడ్డలున్నారు. దీనికంతకు కారణము శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆశీర్వాద ప్రభావమే తప్ప మరి యొకటి కాదని, తన భార్యా బిడ్డలకు జరిగిన విషయములు వివరముగా చెప్పి, ఆ కుటుంబ సభ్యులందరు మరల ఒకసారి ఆ జగత్ కళ్యాణ స్వరూపుడగు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామిని మనసారా ప్రార్థించుకొని ఆనందించిరి.

వీరయ్య శంకరశాస్త్రితో కలిసి, స్వామి దర్శన భాగ్యము కొరకు వెదకుచుండగా శ్రీ విరాట్‌స్వామి ఆకాశవాణి పలుకులుగా వీరయ్యకు మాత్రమే వినపడు విధముగా "ఆబ్రాహ్మణుడు కులప్రసక్తి కలవాడు. అహంభావి, నిన్ను వంచించిన మోసగాడు కాన నీవు వాని చెయ్యి పట్టుకుని, "నన్ను మనసారా ప్రార్థించమను, ఒప్పుకున్న దర్శన మిచ్చెదనని చెప్పిన స్వామి మాటలంతరార్థము గ్రహించిన వీరయ్య ఆ బ్రాహ్మణుని చేయి బలవంతముగా పట్టుకొనెను. వీరయ్య చేయి స్పర్శవలన వెంటనే శంకర శాస్త్రికిగల అపవిత్ర భావము తొలగి జ్ఞానోదయము కలిగినట్లుగా చూచుచుండగా ఆ ఇరువురకు దేదీప్యమానమైన దివ్య బ్రహ్మ తేజస్సుతో శ్రీ విరాట్ స్వామివారిపై భక్తి, విశ్వాసములుంచి, స్వామి! ఈ కలియందు, మాయను తొలగించుకొనుటకు, దుఃఖములను తొలగించుకొనుటకు,సుఖసంతోషములతో జీవించుటకు, శ్రీ విరాట్ వ్రత ప్రభావము, విశిష్టతను తెల్పి, ఈ వ్రత విధానము యొక్క ప్రాముఖ్యత ప్రచారము చేయవలసినదిగా చెప్పి ఆశీర్వదించి పంపించెను. అప్పటి నుండి వీరయ్యవలెనే తనకును జ్ఞానోదయము, దివ్యానుభూతితో బ్రహ్మ దర్శనము, కలిగినందుకు సద్భావముతో శంకరశాస్త్రి వీరయ్యతో పరిచయ మేర్పరచుకొని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారి మహిమలను, విశిష్టతను ప్రచారము చేయుచు ఉండెను.

మూడవ అధ్యాయము :

వీరయ్య ఒక రోజున తాను, భక్తి విశ్వాసములతో నమ్మిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి వ్రతమును త్రికరణ శుద్ధిగా చేసికొనవలెనను సత్సంకల్పముతో పూజా కార్యక్రమములకుద్యుక్తుడయ్యెను. ఆ పూజా కార్యక్రమములు శాస్త్రీయముగా జరిపించుటకు గతములో తన ద్వారా "శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారి పూజా కార్యక్రమము చేయ తలచినట్లుగా చెప్పి, శ్రీ స్వామివారి కార్యక్రమము సక్రమముగా నిర్వహింపుడని శాస్త్రిగారిని ప్రార్థించెను.

వీరయ్య అభీష్టానుసారము, శంకరశాస్త్రి వీరయ్య కుటుంబసభ్యుల చేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారి పూజా కార్యక్రమము సక్రమముగా నిర్వహింపజేసి శ్రీ స్వామివారి ప్రేమకు పాత్రుడయ్యెను. వీరయ్య శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదములు అందరకు అందించవలెనని తపనతో బయటకువచ్చి, శ్రీ స్వామి భక్తులకు, ఆహ్వానితులకు తీర్థప్రసాదములు అందించు చుండగా అదే వీధి గుండా వచ్చుచున్న గంగన్న అను మాంస వ్యాపారికి కూడా ప్రసాదము అందించగా వీరయ్య మాదిగవాడనే ద్వేషభావముతో ఆ ప్రసాదమును తిరస్కరించుచు బయటకు విసిరి వేసెను. అదే సమయమున ఆ ప్రసాదము అవతల వీధియందు పండ్ల వ్యాపారము చేసికొనుచున్న రంగయ్య పండ్ల బుట్టలో పడినది. దైవ ప్రభావముగల ప్రసాదము వల్ల ఆ రోజు రంగయ్యకు పండ్లవ్యాపారము అధిక లాభముతో త్వరగా పూర్తి అయ్యెను. రంగయ్య తన ఇంటికి తిరిగి వచ్చుచున్న సమయాన మాంసవ్యాపారి గంగన్న ఇంటివద్ద గుంపులు గుంపులుగా ఉన్న జనసమూహమును చూసి రంగయ్య అచ్చటకు వెళ్ళి "ఏమిటి? ఈ గుంపుజనము?" అని అక్కడి వారిని ప్రశ్నించగా, క్షణములో తలవని తలంపుగా గంగన్న భార్యకు అతిసార విరోచనములు, వాంతులు, సంభవించి ప్రాణాపాయస్థితిలో కొన ఊపిరితో ఉన్నదని చెప్పుచుండగా రంగయ్యకు తెలిసిన ఒక వ్యక్తి "ఏమయ్యా! ఈ రోజు త్వరగా ఇంటికి వెళ్లుచున్నావు? వ్యాపారము బాగుగా జరగలేదా? వ్యాపారము పూర్తి చేసుకొని వెళ్లుచున్నావా? అని అడిగెను.

ఆ కుశల ప్రశ్నలకు రంగయ్య ఈ రోజు నాకు సుదినము. నేను ఊహించని విధముగా దైవ ప్రసాదము ఎక్కడ నుండియో వచ్చి నా బుట్టలో పడియున్నది. ఆ ప్రసాద ప్రభావముచేత కాబోలు ఈ రోజు నా వ్యాపారము తృప్తిగా ప్రతి దినముకంటే ఊహించని విధముగా ఎక్కువ లాభము వచ్చినది" అని చెప్పుచున్న వారి వారిమాటలు గంగన్న విని తనచే తిరస్కరించబడి విసిరివేయబడిన ప్రసాదమే అయిఉండవచ్చునని తలచి తన తప్పిదమును, అహంభావమును తలచుకుని పశ్చాత్తాపముతో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారిని మనసారా ప్రార్థించుకొనుచు తన తిరస్కార భావనచేతనే తన భార్యకు ఈ దుస్థితి సంభవించినదని శ్రీ స్వామివారుతనకు కనువిప్పు కల్గించుటకు ఈ ఏర్పాటు చేసిరని తలచి, తన భార్యకు యధాస్థితిగా ఆరోగ్యము చేకూరిన, తానుకూడ కుటుంబ సహితముగా ఈ

వ్రతమాచరించి శ్రీ స్వామివారి దయకు పాత్రుడను కాగలనని మనసారా ప్రార్థించు కొనుచుండగా రంగయ్య తనవద్ద నున్న కొద్ది ప్రసాదమును గంగన్న భార్య నోటనుంచెను. ఆ ప్రసాద ప్రభావముచేత ఆమె క్రమక్రమముగా యథాస్థితికి వచ్చుట తటస్థించెను. ఈస్థితిని చూచుచున్న వారందరు ఇది అంతయూ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి వ్రత ప్రసాద ప్రభావమని తలచి ఆనందముతో ఒక్కసారిగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారికి జేజేలు పలికి ఎవరి ఇండ్లకు వారు వెళ్లిరి.

తరువాత గంగన్న తన భార్యా బిడ్డలతో మనసారా భక్తి విశ్వాసములతో తృప్తిగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి వ్రతము శంకర శాస్త్రిగారిచే జరిపించుకొని శ్రీ స్వామివారి సేవలోఆనందముగా పాటలు పాడుకొనుచు కాలము గడుపు చుండిరి.

నాల్గవ అధ్యాయము :

బనగానపల్లి గ్రామవాసులు ఆగర్భశ్రీమంతులైన రామిరెడ్డి, నారాయణమ్మ దంపతుల సంసార జీవితము, భర్త రామిరెడ్డి దుర్గుణములు, దురభ్యాసములకు అలవాటుపడి క్రమక్రమముగా వారి ఆస్తిని కోల్పోయి దుర్భర జీవితము గడుపుచు, బ్రతుకుతెరువుకై వేరొక గ్రామమునకు ప్రయాణము చేయుచుండగా మార్గ మధ్యమున మాంసవ్యాపారియైన గంగన్న ఇంటివద్ద మంగళవాయిద్యాలతో, వేద మంత్రాలతో అట్టహాసముగా జరుగుచున్న వ్రతమును చూచి, ఆ రెడ్డి దంపతులు అచ్చటికి వెళ్లిన కొద్దిపాటి ఆహారమైన దొరుకును, క్షుద్బాధ తీర్చుకున్న తరువాత మరల ప్రయాణము చేయవచ్చునను తలంపుతో అచ్చటకు వెళ్లి, ఆ వ్రతమును పూజా కార్యక్రమము యొక్క విధానము, విశిష్టతను తెలిసికొనుచుండగా గంగన్న శ్రీవారి వ్రత ప్రసాదమును తిరస్కరించుట వలన తన భార్యకు కలిగిన అనారోగ్య ప్రమాద స్థితిని గ్రహించి పశ్చాత్తాపముతో శ్రీవారిని ప్రార్థించి తన తప్పిదమును క్షమించుమని కోరగానే తన భార్యకు ఆరోగ్యము, ఆనందము, చేకూరుటవలన గంగన్న కుటుంబ సహితముగా శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామివారి వ్రతము జరుపుకొను చున్నట్లుగాను, ఈ వ్రతము మహిమాన్వితమైనదని, ఈ వ్రతము భక్తి విశ్వాసములతో త్రికరణశుద్ధిగా ఆచరించిన వారికి ఆనంద ఆరోగ్యములు, సిరిసంపదలు, భోగ భాగ్యములు సత్సంతానశోభ కలుగునని చెప్పిరి.

ఆ మాటలు వినుచు నారాయణమ్మకు తన తల్లిదండ్రులు అత్తవారింటికి సారె, సిరిసంపదలతో పంపించినప్పుడు వారి కులదైవమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఛాయాచిత్రమును కూడా ఇచ్చుచు ప్రతి దినము మరచిపోకుండా శ్రీ స్వామివారిని మనసారా ప్రార్ధన చేసికోమని చెప్పిరి, అట్లు చేయుటవలన దాంపత్య సౌఖ్యముతో సత్సంతానశోభ కలుగునని చెప్పిన మాటలు గుర్తుకు వచ్చినవి. సిరిసంపదల అహంభావముతో శ్రీ స్వామివారిని మరచి పోవుట వలననే ఈ దుస్థితి తటస్థించినదని గ్రహించి పశ్చాత్తాపముతో వ్రతమును ఏకాగ్రతతో పరిశీలించుచు శ్రీ స్వామివారిని ప్రార్థించుచు మరల తమ సంసార జీవితము క్రమ స్థితిని (యధాస్థితికి) వచ్చినచో మీ వ్రతము ఆచరించుకుందుమని శ్రీ స్వామివారిని వేడుకొని, వారు వినమ్రులై శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదములు తీసుకుని క్షుద్బాధ తీర్చుకొని మరియొక గ్రామము బయలు దేరిపోయిరి. అచ్చట బసచేసి, యాచన చేసుకుని యధాశక్తితో భక్తి పూర్వకముగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారి వ్రతమును ఆచరించి శ్రీ స్వామివారి వ్రత ప్రభావము, ప్రాముఖ్యత చాటుకొనుచు శ్రీ స్వామివారి దయకు పాత్రులై క్రమక్రమముగా ఆరోగ్య, ఆర్థిక బలము లందుకొనుచు ఆనందముగా జీవితమును గడుపుకొనిరి.

ఐదవ అధ్యాయము :

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారు కాలజ్ఞానమునకు నూతన సంకేతార్థము ఈ విధముగా చెప్పిరి.

కా - **అన కాలసర్పము వంటి కాలము ఎదురగుచున్నదని తెలుపునది.**

ల - **అన లయము చేయకమానదు 'కలి' ఈ మానవాళిని**

జ్ఞా - **అన జ్ఞానప్రదాయిని, దివ్యమైన దైవతత్త్వమును తెలుపునది.**

న - **అన నశించకమానదు, ఈ భౌతిక దేహము** (ఆత్మయే శాశ్వతము)

ము - **అన ముక్తి ప్రదాయిని. జీవ బ్రహ్మైక్యస్థితిని కల్పించునది**

అని చెప్పుచూ పంచ భూతాత్మకమైన అక్షర భావమును తెలుసుకొని సక్రమముగా వ్రతమాచరించి తరించుడు అని తెలియపరిచిరి.


మీ మనస్సు అను పళ్లెమును శుభ్రపరచి, భక్తి విశ్వాసములు ఫల, పుష్పనైవేద్యములుగా అమర్చి త్రిగుణములను ధూప, దీప, నీరాజనములుగా అర్పించుచు, ఆరాధించుడు.

దానిమ్మ పండు యొక్క విశేషము

వ్రతమునకు గల ప్రాముఖ్యము


శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు శిష్యబృందముతో తీర్థయాత్రలు చేయుచు దిగువ మెట్టుకు చేరుటకు ముందుగా దాహము తీర్చుకొనుటకు విశ్రమించిరి. ఆ ప్రదేశమున ఒక దానిమ్మ చెట్టుకు పరిపక్వముచెందిన దానిమ్మ పం ు వ్రేలాడుట చూచి శ్రీ స్వామివారు యౌవనవతియైన నిండు చూలాలిగా, పద్మరాగ, కురివింద, సౌగంధికముగా వ్రేలాడుచున్న ఆ దానిమ్మ పండుకు ఆకర్షితులై సిద్ధుని పిలచి ఆ ఫలమును చూపి అందుకొనుమని ఆజ్ఞాపించెను. అచ్చట ముళ్లపొదలుండుట వలన సిద్ధునకు అందుట కష్టమయ్యెను. అంత స్వామి జాగ్రత్తగా తన చేతి బెత్తముతో ఆ కొమ్మను వంచి సిద్ధున కందునట్లుగా చేసెను. సిద్ధప్ప ఆ ఫలమును జాగ్రత్తగా కోసి శ్రీ స్వామివారికి అందించెను.

ఆ ఫలమును గురించి ఈ క్రింది విధముగా వివరించెను "చూడు సిద్ధా! ఈ ఫలమునకు గల పైబెరడు. మన గతజన్మసంస్కారము, ఈ సంస్కార ఫలములనే బెరడును తొలగించుకొనిన లోపల గల రత్నమాణిక్యముల వంటి గింజలు లభ్యమగును. అట్లే మన మాయను సద్గురు సహాయముతో తొలగించుకున్న మనలో అంతర్గతముగా దాగియున్న అమృతబిందువులను అందుకొనిన ఆనందమందవచ్చును. దానిమ్మ పండు నందు గల గింజలను (జీవులను) రక్షించుటకు ఆ పరమేశ్వరి మాయా శక్తియై బెరడుగా నిలచి యున్నది. అట్టి మాయను తొలగించుకొనుటకు త్రిగుణములను, రాగద్వేషాలను, విడిచిన జీవశక్తితో జీవబ్రహ్మైక్య స్థితిని పొందవచ్చును" అని ఫలము యొక్క వివరణ. "శిష్యుని మాయను తొలగించుటకు సద్గురుడు తన యొక్క చేతికర్ర అను దివ్య శక్తి ద్వారా తొలగించి పునీతునిగా చేయగలడు" అని వివరించెను. సిద్ధయ్య ఆ బెరడును తొలగించి రత్నమాణిక్యముల వంటి అమృత బిందువులను గింజలు శ్రీ స్వామివారికి అందించి వారికి ప్రీతిపాత్రుడై మెలగుచుండెను (త్రిగుణములను బెరడు సిద్ధయ్య తొలగించుకొని రత్నమాణిక్యములవంటి సుగుణములను తన సర్వమును శ్రీ స్వామివారికి అర్పించి ప్రీతిపాత్రుడై మెలగుచుండెను).



-॥ మంగళం మహత్ ॥-

"ఓం హ్రీం క్లీం శ్రీం శివాయ బ్రహ్మణే నమః



"శ్రీ విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామివారి మహో యంత్రము"

ఈ యంత్రమును బంగారు, వెండి, రాగి, రేకులపైగాని కాగితముపైగాని వేయించి పూజామందిరమందుంచి ప్రతిరోజూ గాని, పర్వదినములందు గాని, యధాశక్తిగా భక్తి శ్రద్ధలతో ధూప, దీపనైవేద్యములు చెల్లించి, ధ్యానించుచుండిన శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామివారి దివ్యమంగళాశీస్సులతో సంపూర్ణ ఆయురారోగ్యైశ్వరములంది, సత్సంతానశోభతో మంగళప్రదమైన జీవితమును గడపగలరు.

